ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

దోమకొండలోని బాలికల పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్

బాన్సువాడ టౌన్/దోమకొండ/భిక్కనూరు/బాన్సువాడ/పిట్లం/కామారెడ్డి/కామారెడ్డి రూరల్/బిచ్కుంద/ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 28 : సీవీ రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని పలు పాఠశాలల్లోని విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలను ప్రదర్శించారు. ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు సైన్స్ ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, పాఠశాల యాజమాన్యం నరేశ్, ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. దోమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారని హెచ్‌ఎం శరత్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ప్రయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు సీతారాం మధు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు కిషన్, రాజ్యలక్ష్మి, రాజు, శివరాణి, ఉపాధ్యాయులు లింబాద్రి, లింగం, సబిత, విజయ నిర్మల, కల్పన, ప్రవీణ, గపూర్ శిక్షక్ పాల్గొన్నారు. పిట్లంలోని బ్లూ బెల్స్ పాఠశాలలో సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఎంఈవో దేవీసింగ్, పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి తదితరులు ప్రదర్శనను తిలకించారు. సైన్స్‌ఫేర్ ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను ఎంఈవో అభినందించారు. బాన్సువాడలోని సింధూ విద్యాలయంలో సైన్స్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంఈవో నాగేశ్వర్‌రావు సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జిన్న జగన్ పాల్గొన్నారు. కామారెడ్డిలోని విద్యానగర్‌లో ఉన్న కాకతీయ పాఠశాల, కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలోని జడ్పీ బాలికల పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ సునీత పద్మిని, ప్రధానోపాధ్యాయురాలు నళినిదేవి, సైన్స్ ఉపాధ్యాయులు కీర్తి మాలిని, సంగీత, ఉపాధ్యాయినులు తబస్సుం, విజయకుమారి, స్వప్న, విద్య, శారద, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ.. సైన్స్ రోజువారీ జీవితంలో అంతర్భాగమని అన్నారు. బిచ్కుంద ప్రభుత్వ పాఠశాలలో సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిశోర్‌కుమార్, కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలో ని మోడల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, జీవదాన్ పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్

కామారెడ్డి, ఫిబ్రవరి 28 : ప్రతిఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని, చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ నేరాల బారిన పడుతున్నారని క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవా ల్లో భాగంగా విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు, పొదుపు, మ్యూచువల్ ఫండ్స్, సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి సంపాదిస్తే డబ్బు విలువ తెలుస్తుందని, సరైన మార్గంలో పొదుపుగా ఖర్చు పెట్టాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, లీడ్ బ్యాంకు ఎల్డీఎం సుధీర్ భార్గవ్, అధికారులు పాల్గొన్నారు.

అంకోల్, సంగంలో 'పల్లెకు పోదాం పదండి'

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 28 : మండలంలో బీజేపీ నాయకులు బుధవారం పల్లెకు పోదాం పదండి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సున్నం సాయిలు, నాయకులు శ్రీనివాస్, కంది మల్లేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన నాయకులు

షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న నాయకులు

మాచారెడ్డి, ఫిబ్రవరి 28 : మండలంలోని సోమారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ అజీజ్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన అజీజ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సోమార్‌పేట గ్రామాధ్యక్షుడు నారాగౌడ్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులను నియంత్రించాలి

రాజంపేట్, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ స్వరూప అధ్యక్షతన ప్రత్యేక అధికారులు, ఎంపీటీసీలతో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గొండ ఎంపీటీసీ సాగర్ మాట్లాడుతూ.. రోడ్డు పక్కన విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని, వాటిని నియంత్రించాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. తలమడ్ల ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ.. తలమడ్ల, శివాయిపల్లి, పొందుర్తి, పెద్దాయిపల్లి, ఆరెపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ అధికారులను కోరారు. సమావేశంలో జడ్పీటీసీ హన్మాండ్లు, వైస్ ఎంపీపీ సావిత్రి, తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేశం, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారిణి

కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

■ ఎస్పీ సింధూశర్మ

మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, ఫిబ్రవరి 28 : కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలన్నారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మిస్సింగ్ అయిన మహిళలు, చిన్న పిల్లలు కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గుట్కా రవాణా, గంజాయి, పేకాట, అక్రమ ఇసుక తరలింపు వంటి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక వడ్డీలకు ప్రజల నుంచి డబ్బులు వసులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే ప్రాంతాలపై నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని అన్నారు. విధుల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని గుర్తించి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సత్యనారాయణ, మదన్‌లాల్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అఫ్జర్, రవీందర్ సింగ్, ఆఫీస్ సూపరింటెండెంట్ శివ, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

దోమకొండ, ఫిబ్రవరి 28 : మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఉన్న ఎల్లమ్మ ఆలయ 60వ వార్షికోత్సవాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో సాయంత్రం ఘనంగా చక్రతీర్థం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సీతారాంమధు, సంతోష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు అల్పాహారం అందజేత

విద్యార్థినులకు అల్పాహారం అందజేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు

బీబీపేట్, ఫిబ్రవరి 28 : మండలంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 31 మంది విద్యార్థినులకు 20 రోజులపాటు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేసే కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న 31 మంది విద్యార్థినులకు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు నాగరాజ్‌గౌడ్, నందకుమార్ అల్పాహారం అందజేస్తామని ముందుకురావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల చైర్మన్ నాగేశ్వర్, వైస్ చైర్మన్ స్వామి, ఉపాధ్యాయులు సునీత, ప్రసన్నలక్ష్మి, స్వప్న, రజితాదేవి, మంగ, అర్చన, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ'ఏ'లోకి మార్చాలని వినతి

బాన్సువాడ, ఫిబ్రవరి 28 : పట్టణంలో టైలర్స్ డేను మేర సం ఘం సభ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వేటూరి హన్మాండ్లు మాట్లాడుతూ.. మేరు కులస్తులను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ'లోకి ప్రభుత్వం మార్చాలని, మేర ఫెడరేషన్ ఏర్పాటు చేసి, మిషన్లు ఉచితంగా అందించాలని, రాయితీ రుణాలు ఇప్పించాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాయంలో డీఏవో సువర్ణకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెండ్యాల భాస్కర్, యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకట్, మహేశ్, జీవన్, హన్మాండ్లు, సురేశ్, సాయి ఉన్నారు.

నూతన సాంకేతిక విధానాలపై 'పొలంబడి'

భిక్కనూరు, ఫిబ్రవరి 28 : మండలంలోని జంగంపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాంకేతిక విధానాలపై పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డ్రోన్ ద్వారా వరి, మక్కజొన్న, ఇతర కూరగాయల పంటల్లో వస్తున్న ఆకుపచ్చ పురుగు, ఆకు ముడుత, పేనుబంక తదితర తెగుళ్లను నివారించడానికి డ్రోన్ ద్వారా మందులను పిచికారీ చేయించడానికి ఎకరాకు రూ.600 అవుతుందని రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు రంజిత్, భూపతి అవగాహన కల్పించారు. జంగంపల్లి గ్రామ రైతులు శశికాంత్, నర్సింహులు, శ్రీనివాస్, భరత్‌రాజ్ పాల్గొన్నారు.

గాయత్రీ షుగర్స్‌లో ముగిసిన క్రషింగ్

పూజలు నిర్వహిస్తున్న వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు

నిజాంసాగర్, ఫిబ్రవరి 28: మండలంలోని మాగి గాయత్రీ ఫ్యాక్టరీలో 2023-24 సంవత్సరానికి గాను కొనసాగిన చెరుకు క్రషింగ్ బుధవారం ముగిసింది. నవంబర్ నెలలో 3.60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంతో ప్రారంభించిన క్రషింగ్ లక్ష్యాన్ని మించి 3.62లక్షల మెట్రిక్ టన్నుల చెరుకును గానుగ ఆడించినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు తెలిపారు. క్రషింగ్‌ను బుధవారం ముగించిన సందర్భంగా ఫ్యాక్టరీలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లక్ష్యాన్ని మించి క్రషింగ్ చేసినందుకు రైతులు, అధికారులు, కార్మికులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయనవెంట కేన్ మేనేజర్ వెంగల్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సుబ్బారెడ్డి, డీజీఎం శ్రీనాథ్‌రెడ్డి, సుగుణ భూషణ్‌రావు, ప్రభాకర్, భక్తవత్సల రెడ్డి, పీవో గోవింద్ తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలు షురూ..

రామారెడ్డిలో వసతులను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

ఎల్లారెడ్డి రూరల్/ మద్నూర్/ పిట్లం/ రామారెడ్డి/ బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 28: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఎల్లారెడ్డిలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సెంటర్లు ఏర్పాటు చేయగా.. మొదటి రోజు పరీక్షలకు మోడల్ స్కూల్ సెంటర్‌లో మొత్తం 255మంది విద్యార్థులకు గాను 245మంది హాజరైనట్లు సీఎస్ సాయిబాబా తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెంటర్‌లో 289 మందికి గాను 279 మంది హాజరయ్యారని సీఎస్ హేమచందర్ తెలిపారు. మద్నూర్‌లోని జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 129 మంది విద్యార్థులకు గాను 125 మంది హాజరయ్యారని, నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ గంగాధర్ తెలిపారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 298 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 289 మంది హాజరయ్యారని, తొమ్మిది మంది గైర్హాజరైట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. రామారెడ్డి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తనిఖీ చేశారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ మధు శ్రీవాత్సవకు సూచించారు. మొదటి రోజు పరీక్షకు 179మందికి గాను 175 మంది హాజరయ్యారు. బాన్సువాడ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఇంటర్ విద్యా నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాల్లో 1443 విద్యార్థులకు గాను 1374మంది హాజరయ్యారని, 69 మంది గైర్హాజరని అన్నారు. బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రానికి ఒక విద్యార్థిని ఆలస్యంగా రావడంతో అధికారులు పరీక్షకు అనుమతి ఇవ్వలేరు.

డైరెక్ట్ విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పోచారం కాలువ వద్ద స్టార్టర్ బాక్స్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 28: పంట పొలాల వద్ద ఉన్న స్టార్టర్ బాక్స్‌లకు డైరెక్ట్ విద్యుత్ కనెక్షన్‌లు ఇచ్చి ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు బుధవారం పేర్కొన్నారు. పోచారం కాలువకు సమీపంలో పొలాలు ఉన్న రైతులు పోచారం నీటిని అక్రమంగా వాడుకుంటున్నారని తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి అధికారులు ఫ్యూజులు తీసివేయగా.. స్టార్టర్ బాక్స్‌లను అధికారులు ముట్టకుండా రైతులు బాక్స్‌లకు డైరెక్ట్ విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని పేర్కొన్నారు. స్టార్టర్ బాక్స్‌లకు డైరెక్ట్‌గా విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడంతో ఎవరైనా బాక్స్‌లను ముడితే విద్యుత్ షాక్ తగిలి మరణించే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఎలాంటి ప్రాణాపాయం సంభవించక ముందే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురు దుర్మరణం



కిషన్, సవాయిసింగ్ (ఫైల్)

పిట్లం, ఫిబ్రవరి 28: పిట్లం మండలం అన్నారం గేటు సమీపాన మంగళవారం అర్ధరాత్రి బైక్ చెట్టుకు ఢీకొన్న ఘటనలో వరుసకు అన్నదమ్ముళ్లైన ఇద్దరు మృతి చెందినట్లు ఎస్సై నీరేశ్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సిద్ధాపూర్‌తండాకు చెందిన కెతావత్ కిషన్(36), సవాయిసింగ్ (45)తోపాటు కిషన్ కుమారుడు కార్తీక్ రూంతండాకు చెందిన సుభాష్ శుభకార్యం ముగించుకొని మంగళవారం రాత్రి పల్సర్ బైకుపై రూంతండా నుంచి సిద్ధాపూర్ తండాకు బయల్దేరారు. అన్నారం గేటు సమీపంలో మూల మలుపు వద్ద మోటర్ సైకిల్ చెట్టుకు ఢీకొన్నది. ప్రమాదం జరిగిన వెంటనే కెతావత్ సవాయిసింగ్ మరణించగా తీవ్రగాయాలైన కిషన్‌ను నిజామాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. కాగా కెతావత్ కార్తీక్, సుభాష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సవాయిసింగ్ తమ్ముడు దేవీసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతిచెందడంతో తండాలో విషాదం నెలకొన్నది.

ముమ్మరంగా ఇంటి పన్ను వసూలు

నిజాంసాగర్, ఫిబ్రవరి 28: మండలంలోని మల్లూర్ గ్రామంలో ఇంటి పన్ను వసూలును ముమ్మరం చేశారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్ బుధవారం ఇంటింటికీ తిరిగి పన్ను వసూలు చేశారు. ఇప్పటి వరకు 85 శాతం పన్ను వసూలు అయ్యిందని, మరో రెండు రోజుల్లో వంద శాతం వసూలు చేస్తామని ఆయన తెలిపారు. పన్ను చెల్లిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని అన్నారు.

క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే శారీరక వైకల్యం దూరం

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి, ఫిబ్రవరి 28: క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే శారీరక వైకల్యం దూరం అవుతుందని డాక్టర్ అరుణ్ అన్నారు. ఎల్లారెడ్డిలోని భవిత కేంద్రంలో బుధవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది దివ్యాంగ చిన్నారులతో వ్యాయామం చేయించారు. ఐఈఆర్పీలు వెంకటేశం, ముదుపతి శివకుమార్ అప్ప తదితరులు పాల్గొన్నారు. గాంధారిలోని భవిత కేంద్రంలో డాక్టర్ సారిక ఫిజియోథెరపీ నిర్వహించారు. దివ్యాంగ చిన్నారులకు ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయించాలన్నారు. రిసోర్స్ టీచర్లు పెంటయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానను సందర్శించిన మెడికల్ ఆఫీసర్

రామారెడ్డి, ఫిబ్రవరి 28: రామారెడ్డి ప్రభుత్వ దవాఖాన పరిధిలోని పోసానిపేట్ గ్రామంలో ఉన్న పల్లె దవాఖానను రామారెడ్డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేశ్‌కుమార్ బుధవారం సందర్శించారు. చిన్నారులకు సకాలంలో వ్యాక్సిన్ ఇవ్వాలని, గర్భిణులను గుర్తించి వారికి తగిన పరీక్షలు చేయాలని వైద్య సిబ్బంది సూచించారు. అన్ని రకాల రికార్డులు అప్‌డేట్ ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈ భీమ్‌కుమార్, ఏఎన్‌ఎం భువనేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SHAHEEN BEGUM, W/o. Syed Saleem, A/a: 44 years, Occ: House wife, R/o. H.No. 6-1-97/4, Sangameshwara Colony, Banswada, Kamareddy Dist. My Name has been mentioned SHAHEENA BEGUM instead of SABERA BEGUM, in pention papers, I hereby Change My Name as SABERA BEGUM instead of SHAHEENA BEGUM for all pension and all other purposes. NT-311645

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్: 91827 77590

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి/ బిచ్కుంద, ఫిబ్రవరి 28: ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని రెండో వార్డులో రూ.15లక్షలతో ఈ పనులను చేపడుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, చెన్న లక్ష్మణ్, గురుప్రతాప్, ఘయాజుద్దీన్, అజహర్ ఖాద్రీ, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. బిచ్కుంద మండలంలోని సీతరాంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు.

పిట్లం హెడ్‌కానిస్టేబుల్‌కు రివార్డు



రివార్డును అందుకుంటున్న హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్

పిట్లం, ఫిబ్రవరి 28: పిట్లం పోలీస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న సాయాగౌడ్‌కు కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ బుధవారం జిల్లా కేంద్రంలో రివార్డును అందజేశారు. 15 రోజుల క్రితం శాంతినగర్ కాలనీలో కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి సాయాగౌడ్ సీపీఆర్ చేసి దవాఖానలో చేర్పించారు. దీంతో అతడి సేవలను అభినందిస్తూ జిల్లా అధికారులు రివార్డును అందజేశారు. సాయాగౌడ్‌ను స్థానిక పోలీసులు అభినందించారు.

నర్సరీ పరిశీలన

నిజాంసాగర్, ఫిబ్రవరి 28: నర్సరీల నిర్వహణ పక్కాగా ఉండాలని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బస్వాపూర్ గ్రామ నర్సరీని ఆయన బుధవారం పరిశీలించారు. ఎండాకాలంలో నర్సరీలోని ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈజీఎస్‌లో ఊట కుంటల పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నిజాంసాగర్/ మద్నూర్/ బిచ్కుంద : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మంగళవారం రెండు గ్యారెంటీలను అమలు చేసింది. దీంతో కాంగ్రెస్ నాయకులు బుధవారం సంబురాలు చేసుకున్నారు. నిజాంసాగర్, మద్నూర్, బిచ్కుందలో నిర్వహించిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనస్తాపంతో ఆత్మహత్య

రామారెడ్డి, ఫిబ్రవరి 28: ఉప్పల్‌వాయి గ్రామానికి చెందిన ఒంటరి నవీన్‌రెడ్డి(23) మనస్తాపంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై కొండా విజయ్‌కుమార్ తెలిపారు. నవీన్‌రెడ్డి తల్లి నాలుగేండ్ల క్రితం మరణించిందని, అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్న ఆయన మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రాత్రి పొలం వద్దకు వెళ్లిన తండ్రి భూపతిరెడ్డి బుధవారం ఉదయం వచ్చి గుర్తించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాఠశాలల పరిశీలన

నిజాంసాగర్, ఫిబ్రవరి 28: మహ్మద్‌నగర్ కాంప్లెక్స్ పరిధిలోని మగ్దుంపూర్, గాలిపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కాంప్లెక్స్ హెచ్‌ఎం మధుసూదన్‌రాజు బుధవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల సమయపాలన తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయనవెంట సీఆర్పీలు వెంకట్రామాగౌడ్, శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్యామల, అనూష తదితరులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాలకు మినహాయింపు ఇవ్వాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 28: ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలన్న నిర్ణయం నుంచి మీ సేవ కేంద్రాలకు మినహాయింపు ఇవ్వాలని నిర్వాహకులు తహసీల్దార్ అల్లం మహేందర్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మీసేవ సెంటర్లు, జిరాక్స్‌లు మూసి ఉంచడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మీ సేవ సెంటర్ల నిర్వాహకులు గోలి రాజ్‌కుమార్, పండరి, సతీశ్ ఉన్నారు.